జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం | 20 | జూన్ | 2025 | పేజీలు: 08



## రాహుల్ గాంధీ జన్మ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ

నిర్వహించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్

ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

2





## కాళేశ్వరం కమిషన్ల విషయంలో నాపై బురదచల్లడం సరికాదు..

ఎంపీ ఈటెలరాజేందర్

ప్రజలు విశ్వాసాన్ని, నమ్మకాన్ని నా మీద ఉంచారు

కంటోన్మెంట్ అభివృద్ధిపై బీజేపీ చిత్తశుద్ధితో ఉంది

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్, జూన్19 (ప్రజా జ్యోతి):** ప్రజలు విశ్వాసాన్ని, నమ్మకాన్ని నా మీద ఉంచారు నాకు ఉన్న అనుభవం పరిచయాలతో.. వారి నోట్లో నాలుకలాగా ఉన్నంతలో వారి ప్రేమను పొందే ప్రయత్నం చేస్తున్న .. ఉన్నంతలో వారి సమస్యలను తీర్చే ప్రయత్నం చేసేదిగా కృషి చేస్తున్నట్లు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం,కమిషన్ల విషయంలో వస్తున్న ఆరోపణలు తనపై బురద చల్లడం సరికాదని తనపై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు .ఈనెల 22 న 11 సంవత్సరాల బిజెపి పాలనపై ఛాయాచిత్ర ప్రదర్శన సంకల్ప ..మిగతా 2లో

## గ్రామ రూపు రేఖలు మారుతాయి..





### గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, జూన్ 19(ప్రజాజ్యోతి):** దేశానికి గ్రామ సీమలు పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూక్ నగర్ మండలం రాస మల్లె గూడెం, నాగులపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. రూ. 45 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం చౌకధర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్, రూ. 5 లక్షలతో డ్రైనేజీ పనుల ప్రారంభించారు, నాగులపల్లిలో ..మిగతా 2లో

## నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

దీపికా మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**నందిగామ, జూన్ 19(ప్రజాజ్యోతి):** విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధా న్యతై ఉండాలని నాణ్యమైన విద్యా బోధన విధానము ద్వారానే విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరువైతారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో దీపిక మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం ఇందిరా డానియల్, జిమ్మి,మాజీ కౌన్సిలర్ బీఎస్ సుధీర్, తుప్పుడు నరసింహ,నరేందర్,దినేష్ సాగర్, శ్రీకాంత్ గౌడ్,సుధీర్, మధు,జిజో జాన్సన్, అజయ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కమిషన్ల విషయంలో నాపై బురద చల్లడం సరికాదు..

**మొదటి పేజీ తరువాయి...**

సభను సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్ లో నిర్వహించనున్నారు ఈ నేపథ్యం లో బీజేపీ నాయకులు పార్టీ శ్రేణులతో గురువారం ఈటెల రాజేందర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అయన మాట్లాడుతూ .. 11 సంవత్సరాల మోడీ పాలన సంవత్సర కాలంగా నేను ప్రజల్లో గడిపిన కాలాన్ని ఎగ్జిబిషన్ రూపంలో చెప్పబోతున్నాము. బీజేపీ పాలనా పై ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్, తోపాటు విద్యాసాగర్ రావు , రాజ్య సభ సభ్యుడు లక్ష్మణ్ , జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ ఎంపీ డి కె అరుణ , బీజేపీ శాశన సభ నాయకుడు మహేశ్వర్ రెడ్డి , లు హాజరుకానున్నట్లు వెల్లడించారు



కాళేశ్వరం కమిషన్ విషయంలో తనపై బురద చల్లడం సరికాదని,తనపై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందనే అంశంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని,అప్పటి మంత్రివర్గ ఉప సంఘంలో తనతో పాటు మరో ముగ్గురు మంత్రులు ఉన్నారని వారికి కూడా అన్ని వాస్తవాలు తెలుసని అన్నారు.అదేవిధంగా బనకచర్లపై ఆనాడే తాను మాట్లాడానని ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో కోట్లాడిందే తానని తెలిపారు.కాళేశ్వరం కమిషన్ విచారణ త్వరగా పూర్తి చేస్తారన్న నమ్మకం తనకు లేదని,విచారణ రిపోర్ట్ సరైన సమయంలో ఇస్తారనే నమ్మకం కూడా లేదన్నారు.ఈ విషయంలో వెంటనే సిబిఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.దమ్ముంటే విచారణ ముగిసిన అనంతరం వచ్చే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని,అవినీతి జరిగితే కూడా ఉపేక్షించదన్నారు.కాళేశ్వరం కెసిఆర్ నిర్మించింది కాదని జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ చేశారని అందులో 3బ్యారేజీలు మాత్రమే కొత్తగా నిర్మించారని వెల్లడించారు.రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఓట్లు వేసిన ప్రజల మీదనే దౌర్జన్యం చేసే అన్యాయానికి ఒడిగట్టాడని,అందులో మొదటిది హైడ్రా అని,హైడ్రా పేరిట సమాజాన్ని ఉద్ధరిస్తానని చెప్పి అనేక పేద ప్రజల ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేశారని, పేద ప్రజలు ఏడ్చినా కూడా ఈ ప్రభుత్వానికి కనికరం రాలేదన్నారు.ప్రభుత్వం ప్రజల కన్నీళ్లు తుడుస్తుంది కానీ ఈ ప్రభుత్వం కన్నీరు పెట్టించిందని ఆరోపించారు.ప్రభుత్వం పేదలకు భూములు పంచిస్తుంది కానీ ఈ ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల భూములు లాక్కునే ప్రయత్నం చేసిందన్నారు.మూసి ప్రక్షాళన పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కాలనీలను కూలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు రామంతపూర్,ఉప్పల్,ఎల్బీనగర్,చైతన్యపురి ప్రాంతాలలో మూసికి అటు ఇటు ఉన్న ప్రజలకు అండగా నిలబడి వారికి ధైర్యాన్ని ఇచ్చి కాపాడుకున్నామన్నారు.ఇకపోతే కంటోన్మెంట్ నియోజకవర్గం కేంద్రం పరిధిలో ఉందని,అభివృద్ధి కి ఇక్కడ నిధులకు కొరత లేదన్నారు.రోడ్లు వేయడానికి అవసరమైన భూములు ఇవ్వడానికి రక్షణ శాఖ ఆమోదం తెలిపింది.ఆ భూమికి ఇచ్చే నష్టపరిహారం 300కోట్లు కూడా కంటోన్మెంట్ కే ఇస్తుందని అన్నారు కార్యక్రమం లో బీజేపీ నాయకులు , బానుక మల్లికార్జున్ , బి. యెన్ శ్రీనివాస్ , కార్పొరేటర్ కొంతం దీపికా ,గంగాధర్ గౌడ్ , మల్లారెడ్డి , తదితరులు పాల్గున్నారు.

## గ్రామ రూపు రేఖలు మారుతాయి..



**మొదటి పేజీ తరువాయి...**

రూ. 35 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గతంలో రేషన్ దుకాణం నాగులపల్లి లో ఉండడంవల్ల ఈ గ్రామస్తులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే వారని దాదాపు 200 కుటుంబాలు రేషన్ సామాన్ల కోసం కాలిబాటన నడిచి మూసుకోచ్చేవారని గుర్తు చేశారు. గ్రామస్తులు ఈ సమస్యను తన దృష్టికి తేవడంతో రేషన్ షాపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని భవిష్యత్తులో ప్రజలకు ఏ అవసరం ఉన్న గ్రామాలకు పెద్దపీట వేస్తామని గ్రామీణుల యోగక్షేమాలను గుర్తిస్తామని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులునత్తి శివ రాములు , గ్రామ కమిటీ అధ్యక్షుడు కరంగుల రాజేష్ రెడ్డి, దనుగుల వెంకటయ్య, చెచిల రాఘవేందర్, చిప్ప ప్రవీణ్, పల్లపు రవి, మెరుగు రవీందర్, ధనుగుల శ్రీను, దానుగుల నరేందర్, గజ్జి వెంకటేష్, చౌల దర్శన్, పిరంగి మల్లేష్, చౌలా జితేందర్, మెరుగు మహేందర్, ఫిరంగి నవీన్, మరియు గ్రామ ప్రజలు అదేవిధంగా నాగులపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడిమొల్ల రాములు గౌడ్, గడిగేల పాండు గౌడ్, నర్సిమా చారి, అన్నారం నర్సిమా రెడ్డి, బౌరయ్య, స్వామి, సంపత్ కుమార్, ఆంజనేయులు, శివకుమార్, దాస్, నందగోపాల్, గణేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ

**నిర్వహించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్!**

**ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



మొయినాబాద్ :జూన్ 19( ప్రజా జ్యోతి )

కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రాహుల్ గాంధీ 55 వ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యం లో, ఆ పార్టీ చేవెళ్ల నియోజక వర్గ ఇంచార్జ్ భీమ్ భరత్ మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా, భారీ స్థాయిలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. మొయినాబాద్ లోని జే.బి.ఐ.టి కళాశాల ముందు నిర్వహించిన ఈ భారీ రక్తదాన శిబిరానికి, తన ప్రియతమ నాయకుడు భీమ్ భరత్ ఇచ్చిన పిలుపు మేరకు వందలాదిమంది యువకులు , కాంగ్రెస్ కార్యకర్తలు, స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్తదాన కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు, తన పిలుపును మన్నించి ఈ రక్తదాన శిబిరం లో పాల్గొని సంపూర్ణ విజయాన్ని అందించినందుకు భీమ్ భరత్ ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు, భవిష్యత్ లో పార్టీ ఆదేశాల మేరకు, రాహుల్ గాంధీ ఆదర్శాలను ప్రజలకు చేర్చుడానికి మరిన్ని సేవా కార్యక్రమాలను, విస్తృతంగా చేపడతామని పత్రికా ప్రతినిధులకు తెలిపారు,



ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మండల అధ్యక్షులు , మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, డైరెక్టర్స్ , యూత్ కాంగ్రెస్ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు , సేవ దళ్ నాయకులు స్థానిక కార్య కర్తలు నాయకులు, కాంగ్రెస్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ సి ఐ మైనార్టీ సెల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కిసాన్ సెల్ అధ్యక్షులు బీసీ సెల్ అధ్యక్షులు ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు , సకాలంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు,

# ఈ సారైనా రవీందర్ యాదవ్‌కు అవకాశం దక్కేన ?

**పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్న రవీందర్ యాదవ్**

**కేటీఆర్, కవిత, హరీష్ రావుతో సత్సంబంధాలు**

**ఈ సారైనా రవీందర్ యాదవ్ కు అవకాశం ఇవ్వాలని కోరుతున్న గులాబీ శ్రేణులు**

**నియోజకవర్గంలో పెరుగుతున్న డిమాండ్**





**శేరిలింగంపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి):** భారాస అధిష్టానం చూపు శేరిలింగంపల్లి వైపు మళ్లింది. ఏడాది కాలంగా కాళీగా ఉన్న నియోజకవర్గంలో పార్టీ పట్టు కొనసాగించేలా కసరత్తును మొదలు పెట్టిందని విశ్వసనీయ సమాచారం. హైదరాబాద్ లోని అతిపెద్ద నియోజకవర్గాల్లో శేరిలింగంపల్లి కూడా ఒక్కటి. ఇక్కడి నుంచి గెలిచిన స్థానిక ఎమ్మెల్యే భారాస ఓటమి చెందడంతో కారు దిగి హస్తం కండువా కప్పుకొన్నారు. అప్పటి నుంచి భారాస పెద్దగా ఇక్కడ దృష్టి పెట్టలేదు. నియోజకవర్గ ఇంఛార్జ్ ను నియమించ లేదు. పార్టీ కార్యక్రమాలను స్థానిక నేతలతో కొనసాగిస్తుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు పడే అవకాశం ఉన్నట్లుగా ధీమాగా ఉంది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ మారిన చోట్ల కొత్త వారిని నియమించింది. పార్టీ బాధ్యతలను పలువురికి అప్పగించింది. కానీ శేరిలింగంపల్లిలో మాత్రం ఎవరిని నియమించలేదు. ఇప్పుడు శేరిలింగంపల్లి పై కూడా పార్టీ అధిష్టానం దృష్టి పెట్టినట్లుగా గులాబీ వర్గాలు పేర్కొన్నాయి.

**యువనేతల వైపే అధిష్టానం చూపు...**

త్వరలోనే నియోజకవర్గ ఇంఛార్జ్ ని నియమించే యోచనలో ఉన్నట్లుగా విశ్వసనీయ సమాచారం. అంతే కాదు స్థానిక, యువ, ఉద్యమ నేత కోసం వెతుకుతున్నట్లుగా అత్యంత విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. ఈ దశలో యువనేత రవీందర్ యాదవ్ పేరు కూడా తెరపైకి వచ్చినట్లుగా జోరుగా చర్చ జరుగుతుంది. ముఖ్యంగా మొదటి నుంచి పార్టీని కాపాడుకుంటూ వస్తుండటం, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ఆయనకు కలిసి రానుంది. అంతేకాదు.. అధిష్టానం పెద్దలకు అత్యంత సన్నిహితుడా పేరుండటం మరో అదనపు బలంగా గుస గుసలాడుకుంటున్నారు.

**పార్టీ నిర్ణయమే శిరోధార్యం...**

గత మూడు పర్యాయాలుగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తున్నారని రవీందర్ యాదవ్ అనుచరులు వెల్లడిస్తున్నారు. ఈ సారి అయినా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఎంతో మంది అవకాశ వాదులు అధికారంలో ఉన్నప్పుడు అనుభవించి, పార్టీ కష్టకాలంలో వెన్నుపోటు పొడిచారని గుర్తు చేస్తున్నారు. రవీందర్ యాదవ్ కు స్థానికంగా మంచి పట్టు ఉండటమే కాకుండా అనుచరులు సైతం అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అధినేత కేసీఆర్ సరైన నిర్ణయం తీసుకోవాలని గులాబీ శ్రేణులు కోరుతున్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానుల పైన కేసులు

**20 మందిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడి**

**-పట్టణ సిఐ సంతోష్ కుమార్**





**తాండూరు జూన్ 19 ప్రజా జ్యోతి:-** మోటార్ వాహనాల చట్ట ప్రకారం 18 ఏళ్లు నిండని మైనర్లు వాహనాలు నడుపు తూ పట్టుబడితే వారి తల్లిదం డ్రుల(వాహన యజమా నుల) పై చర్యలు తప్పవని తాండూరు పట్టణ సి ఐ సంతోష్ కుమార్ హెచ్చరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డిలా ఆదేశాల మేరకు శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని విద్యా సంస్థలు జూనియర్ కళాశాల, పాఠశాలల వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారని చెప్పారు. తనిఖీలలో 18 ఏండ్లలోపు యువకులు (మైనర్ బాలురు) వాహనాలు నడిపిస్తున్నట్లు పట్టణ పోలీస్ లు 20 మంది మైనర్లను గుర్తించడం జరిగిం దని వెల్లడించారు. మైనర్లకు వాహనాలు నడిపించేందుకు ఇచ్చినందుకు గాను వాహనా ల యజమా నులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమో దు చేసి న్యాయ మూర్తి ముందు హాజరుపరి చినట్లు సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపిన వ్యక్తులపై చట్టపర మైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వాహన యజమానులు కూడ ఇబ్బందులు కొని తెచ్చుకో వద్దని హెచ్చరించారు. ఈ తని ఖీల్లో పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతితో ఉత్తమ అవార్డు అందుకున్న సెక్రటరీ



**మోమిన్ పెట్ జూన్ 19 ప్రజా జ్యోతి** మోమిన్ పెట్ మండల్ ఎంకతల గ్రామానికి చెందిన సెక్రెటరీ నర్సింలుచేసిన పనిని ఆదరించి వికారాబాద్ జిల్లా కలెక్టర్ చేతులతో ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు గురువారం మోమిన్ పెట్ మండల ఏజిఆర్ ఫంక్షన్ హాల్ లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనితనం మెరుగు పరచి అభివృద్ధిలో ముందుకు నడిపిన పంచాయతీ సెక్రెటరీ నర్సింలను అభినందించారు ఆయనకు శాలువతో పూలమాలలు శాలువలతో సన్మానం చేశారు ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పంచాయతీ సెక్రటరీలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయించిన మాజీ కౌన్సిలర్ తాహేర్ అలీ



**పరిగి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో గురువారం నూతనంగా 11 కెవి ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 14 వ మాజీ కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ వార్డులో విద్యుత్ అధిక లోడు పడడంతో మిషన్ భగీరథ నీటి సరఫరాకు తరచుగా అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులకు తెలియజేసి వారి సహాయంతో నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బషీర్, సయ్యద్ చాంద్, ఖదీర్, కోళ్ళ యాదయ్య, జలీల్ బాయ్, అంజద్, శ్రీకాంత్, అజ్హర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా కమిటీ రద్దు

**ఈనెల 23న నూతన కమిటీ ఎన్నిక**



**శామీర్ పేట్, జూన్ 19,(ప్రజాజ్యోతి)** ఉమ్మడి శామీర్ పేట్ మండల ప్రింట్ మీడియా కమిటీ రద్దు చేయడం జరిగింది. అధ్యక్షుడు భూపాల్ అధ్యక్షతన గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. పదవికాలం ముగియడంతో అధ్యక్షుడు రాజిగళ్ల భూపాల్, ఉపాధ్యక్షుడు బత్తుల ప్రభాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సింగం పవన్ కుమార్, కోశాధికారి క్యాతం రవి, సభ్యులు బొమ్మేర్ల శ్రీకాంత్, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి లతో కూడిన కమిటీని రద్దు చేశారు. నూతన కమిటీ ఏర్పాటు వరకు దేశం కృష్ణ గౌడ్ ఇంచార్జ్ అధ్యక్షుడిగా కొనసాగుతారాని సీనియర్ పాత్రికేయులు నర్సింహా రావు, గిరిప్రసాద్ లు తెలిపారు. అనంతరం ఉమ్మడి శామీర్ పేట్ మండల ప్రింట్ మీడియా కమిటీ పదవి కాలం ముగిసినందున అధ్యక్షులు భూపాల్ తోపాటు పాలక వర్గం తమ పదవులకు రాజీనామా చేశారు. నూతన కమిటీని ఈ నెల 23న ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శామీర్ పేట్ మండల ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షులు భూపాల్ పాలక వర్గానికి ఇన్ని రోజులు సహకరించిన అధికారులకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రింట్ మీడియా కమిటీ పాకల వర్గం సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఆఫీసు ముందు ధర్నా**




**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):** మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కార్మికుల సమస్యలు




పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... చేవెళ్ల పురపాలక సంఘం ఏర్పడి ఆరు నెలలు అవుతున్న కార్మికులకు కనీసం గుర్తింపు కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. అలాగే జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు 16,600 వేతనం ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం, ప్రమాద బీమా కల్పించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. కార్మికులు విధుల సమయంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నారని అనేకమంది కార్మికులకు ఉదయం పూట కుక్కకాటులకు గురయ్యారని కొంతమంది కార్మికులు గాజులు ఇనుప చువ్వలు తగిలి ప్రమాదం జరిగితే మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రమాదానికి గురైన కార్మికులకు వైద్య ఖర్చులు మున్సిపల్ అధికారులు భరించాలని జీవో నెంబర్ 60 లో ఉందని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ముంజగల ప్రభుదాస్, చేవెళ్ల పట్టణ కార్యదర్శి సిహెచ్ నరేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి, జనార్ధన్, నరసింహ, భాస్కర్, మహమ్మద్ రఫీ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాజేంద్రప్రసాద్**





**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ మండలంలో కిడ్నీ రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాజేంద్రప్రసాద్ సూచించారు. గురువారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారి సౌకర్యార్థం చేవెళ్లలో మే నెల 23వ తేదీ 2023 సంవత్సరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలను అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. డయాలసిస్ సెంటర్లో 22 మంది పేషెంట్లకు ఒకేసారి డయాలసిస్ చేసే సదుపాయాలు ఉన్నాయన్నారు. రోజుకు 15 మందికి డయాలసిస్ చేస్తున్నామని ఇంకా పదిమందికి దాకా డయాలసిస్ చేసే అవకాశం ఉందన్నారు. చేవెళ్ల చుట్టుప్రక్కల ప్రజలు డయాలసిస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 6,500 మంది పేషెంట్లు డయాలసిస్ సేవలను అందించామని తెలిపారు. బయట ప్రవేట్ ఆసుపత్రిలో డయాలసిస్ కు 6000 నుంచి 8000 వరకు ఖర్చు అవుతుందని, ఉచిత డయాలసిస్ సెంటర్ ను వినియోగించుకోవాలన్నారు. ఈ డయాలసిస్ సెంటర్ నిమ్స్ రెఫ్లింగ్ డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే డయాలసిస్ సెంటర్ ఇన్చార్జి సమీర్ 7569009677 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ జూన్ 19 (ప్రజా జ్యోతి) :** ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పార్క్ లేన్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.సురేష్, గంట సుధీర్ కుమార్ విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లను పంపిణీ చేశారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టర్ కోట నీలిమ అక్క ఆశీసులతో, రాబోయే రోజుల్లో ప్రతి బాల, బాలికలు రాహుల్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో ఎదగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రమేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలన్నీ సమర్థవంతంగా అమలు చేస్తుంది

**మాజీ వైస్ ఎంపీపీలు రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి**

**లబ్ధిదారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం**



**యాచారం, జూన్ 19 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా సమర్థవంతంగా అమలు చేస్తుండడంతో ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు మరింత ఆదరిస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీలు గజ్జి రామకృష్ణ యాదవ్, కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గుణగల్ లో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్ని బుధవారం లబ్ధిదారులతో కలిసి మాజీ వైస్ ఎంపీపీలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. గూడు లేని నిరుపేదలంతా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్లను మంజూరు చేయించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు లబ్ధిదారులంతా కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభారాణి, కాంగ్రెస్ నాయకులు మచ్చ లక్ష్మణ్, గిరమోని రవీందర్, సత్యనారాయణ, మహేష్, చంటి తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యలపై బిజెపి నాయకులు సమీక్ష సమావేశం

**ఆఫీస్ పెట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్**



**శేరిలింగంపల్లి,జూన్ 19 (ప్రజాజ్యోతి):** మసీద్ బండ లోని బీజేపీ కార్యాలయంలో ,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో,బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ నీ, మర్యాదపూర్వకంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులతో కలిసి కలవడం జరిగింది.ఈ సమావేశంలో హఫీజ్ పేట్ డివిజన్ లో నిర్వహించవలసిన బీజేపీ కార్యక్రమాలు , డివిజన్ లోని ప్రజా సమస్యలపై చర్చించడం జరిగింది, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని,రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని కార్పొరేటర్ గా గెలిపించుకోవాలని రవి కుమార్ యాదవ్ డివిజన్ నాయకులకు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ గారు, డివిజన్ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ వెంకటరమణయ్య,సత్యనారాయణ రాజు,టర్బో శ్రీనివాస్,పాలెం శ్రీనివాస్,పవన్, త్రిపాటి ప్రసాద్ పాత్ర,శివాజీ,రాజు ముదిరాజ్, నవీన్,సురేష్, రామచంద్ర యాదవ్, ప్రభాకర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్**

**ఫీజుల దోపిడీని అరికట్టాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు వినతి పత్రం అందజేత**



**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):** కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్ అన్నారు. గురువారం మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ రంగారెడ్డి జిల్లా విద్యాధికారి కార్యాలయంలోని అసిస్టెంట్ డైరెక్టర్ కు ప్రవేట్ పాఠశాల దోపిడిని అరికట్టాలని వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు, పెన్నులను అమ్ముతూ విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు. యదేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు, అధిక ఫీజులు, అడ్మిషన్ పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలను గుర్తింపును రద్దు చేయకుండా విద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఎంఈఓ, డిఇఓ లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం అనేక ప్రైవేటు పాఠశాలలో పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్నాయి అన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యధికారుల తీరు మారటం లేదని అన్నారు. ఎన్ని సమస్యలను విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని , ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించి, ఈ సంవత్సరమైనా ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులందరికీ పుస్తకాలు, పాఠశాల దుస్తులు సకాలంలో అందించాలని కోరారు.

**నిర్లక్ష్యం వహిస్తే ఎంఈఓలపై చర్యలు తప్పవు**

పౌర సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ఎవరైనా సమాచారం అడిగినా గడువు లోపల సమాచారం అందించాలని అందించని యెడల ఎంఈఓలపై తగిన చర్యలు తప్పవని అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఎంఈఓ లు నిరంతరం ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేయాలన్నారు. విద్యాహక్కు చట్టాన్ని కాలరాస్తున్న ప్రైవేటు పాఠశాలల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**- నర్సారెడ్డి భూపతిరెడ్డి**



**కుత్బుల్లాపూర్ జూన్ 19(ప్రజా జ్యోతి)** అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) ఒక సంజీవని లాంటిదని నర్సారెడ్డి భూపతిరెడ్డి తెలిపారు. ఈ నిధి ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామ నివాసి వెంకట్రామ్ శివ ప్రసాద్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ (సీఎంర్ఫ్ ) ద్వారా చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లికాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

ఈ కార్యక్రమంలో బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి,జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్,దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్,దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ యుద్ధోన్మాదము నశించాలి

**అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి**





**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):**పాలస్తీనా ఇరాన్లపై సామ్రాజ్యవాద అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష దాడులను నిలిపివేయాలని లెఫ్ట్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ గౌలిదొడ్డి లోని అమెరికన్ కన్సలెట్ దగ్గర నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి నాయకుడు కే రామస్వామిని లెఫ్ట్ పార్టీల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించడం జరిగింది. అక్రమ అరెస్టులను సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని తెలిపారు. అరెస్టు చేసిన నాయకులను అందరిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్కూల్ బస్సులు వ్యానులపై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 19 (ప్రజా జ్యోతి)** వేసవి సెలవులు ముగిసి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ట్రాఫిక్ పోలీసులు స్కూల్ బస్సులు వ్యాన్లపై ప్రత్యేక దృష్టి సారించారు.అందులో భాగంగా గురువారం ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు,ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు భూపతి గట్టుమల్లు,శ్రీనివాసరెడ్డి పాల్గొని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామోజీ ఫిలిం సిటీ,చింతలకుంట లోని పల్లవి గార్డెన్ వద్ద స్కూల్ బస్సులు స్కూల్ వ్యాన్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.స్కూల్ బస్సుల్లో కెపాసిటీ ఆఫ్ స్టూడెంట్స్,డ్రైవర్లు అందరికీ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ విద్యార్థులను స్కూలు బస్సుల్లో ఇంటి నుండి స్కూల్ కు,తిరిగి స్కూల్ నుండి ఇంటికి తీసుకువెళ్లే బస్సులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి తీరాలన్నారు.బస్సుల్లో సీట్ల కెపాసిటీ కి మించి విద్యార్థులను తీసుకువెళ్లిన,డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడిపిన కఠిన చర్యలు తప్పవన్నారు.

# ప్రకృతి పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

**హరిత సేన రాష్ట్ర కోఆర్డినేటర్ సతీష్**


**ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటిన ఎస్సై, బిఆర్ఎస్ నాయకులు**



**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):** ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని హరితసేన రాష్ట్ర కోఆర్డినేటర్ సతీష్, బిఆర్ఎస్ సీనియర్ నేత దేశమొల ఆంజనేయులు పిలుపునిచ్చారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ హరిత సేనలో భాగంగా గురువారం హరితసేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఎస్సై శిరీష, బిఆర్ఎస్ సీనియర్ నేత దేశమొల ఆంజనేయులు, హరితసేన కోఆర్డినేటర్ సతీష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నప రెడ్డి విద్యార్థులతో కలిసి 20 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో పిల్లలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని పిల్లలకు సూచించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు ఏ కార్యక్రమమైనా మొక్కలు నాటి సంస్కృతిని అలవాటు చేసుకోవాలన్నారు. రేపటి తరాలకు మనం ఇచ్చే ఆస్తి ఏదైనా ఉంది అంటే కేవలం విద్య మంచి ప్రకృతి అని అన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. మోడల్ స్కూల్ పరిధిలో మొక్కలు సంరక్షణ కొరకు జూనియర్ కాలేజ్ విద్యార్థులను నియమించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వంగ శ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అబ్దుల్ గని, జూకన్న గారి జైపాల్ రెడ్డి, ఊరడి నర్సింలు, ఎల్లన్న, రాంప్రసాద్, భాస్కర్, దండు సతీష్, మహేందర్, అభిషేక్, ప్రవీణ్, ఎండి అసిఫ్, అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా.. యువతకు స్ఫూర్తిగా.. భవిష్యత్తు భారతానికి నాయకుడు రాహుల్ గాంధీ



## సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే యోధుడు భావిభారత ఆశాజ్యోతి రాహుల్ గాంధీ

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జూన్ 19 (ప్రజా జ్యోతి)** :సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే యోధుడు భావిభారత ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి, విదార్థులకు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు అందచేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిగర్వం, దేశ సేవ పట్ల నిబద్ధత, సామాజిక న్యాయం కోసం మీ నిరంతర కృషి మాకందరికీ ఆదర్శం. ఆయురారోగ్యాలతో, సంతోషంతో, మరెన్నో ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ దేశ సేవలో నిరంతరం ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజానాయకులు. ప్రజాస్వామ్యం సవాళ్లను ఎదుర్కొంటున్న సమయాల్లో, మీ ధైర్యం, స్పష్టత మెరుగైన, మరింత సమగ్రమైన భారతదేశం కోసం ఆశను అందిస్తాయి. సత్యం న్యాయం కోసం మీ పోరాటంలో ఈ సంవత్సరం మీకు బలం, ఆరోగ్యం, నిరంతర సంకల్పాన్ని తీసుకురావాలి. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యం బలపడుతున్నాయి. రాహుల్ గాంధీ జన్మదినాన్ని మనం ఈ రోజు ఒక్క వేడుకగా కాదు, భావితరాలకు ఆశాజ్యోతి చూపించే ఉద్యమంగా జరుపుకుంటున్నాం. ఈ పుణ్యదినాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్తలో ఆత్మవిశ్వాసం, సేవాభావం పెరగాలి. రాహుల్ గాంధీ ఆశయాలు సాకారం కావాలని మనమంతా కలసి కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, సంజీవ్, దేశాల్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణికుమార్, అరుణ్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, భాస్కర్ సప్పిడి, యూత్ కాంగ్రెస్ నాయకులు జహింగిర్, కూకట్ పల్లి నియోజకవర్గం

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, మైనారిటీ సీనియర్ నాయకులు ముగ్దుమ్, మైఖేల్, బాలయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, సీనియర్ మహిళా నాయకురాళ్లు రేష్మా, స్వరూప గౌడ్, బండి సుధ,

శ్రీకాంత్, సుల్తాన్, అక్బర్, శ్రవణ్, జిబిన్, అంజి, శ్రీకాంత్, శివ గౌడ్, ఇంద్రనాథ్, పాఠశాల అధ్యాపకులు సృజన,

సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 19 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొనిగురువారం తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్,కొత్త కుర్మ మంగమ్మతో కలసి నిరుపేదలకు వారి చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొత్తకుర్మ శివకుమార్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్నివేళలా ప్రజల వైపు నిలిచే నాయకుడు రాహుల్ గాంధీ అని,నియంతృత్వాన్ని నిలదీస్తూ బిజెపి పాలనలోని లోటుపాట్లను అడుగడుగున ప్రశ్నిస్తూ నిజాయితీతో నిస్వార్ధంగా ప్రజాక్షేత్రంలో నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడనిఆయన జన్మదినోత్సవం మనందరం జరుపుకోవడంఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ దేశానికి కాబోయే ప్రధాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేవల్లి యాదగిరి,గుడ్ల అర్జున్, ఓర్సు శ్రీనివాస్,దుగ్గని శ్యామల,గుండా శ్రీశైలం, లోహిత్ రెడ్డి, ఎరుకలి రవి,జనార్ధన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎస్ఎస్సి టాపర్స్ సన్మాన సభ ఘనంగా నిర్వహణ



**కుత్బుల్లాపూర్ జూన్ 19(ప్రజా జ్యోతి)** 128 డివిజన్ లోనీ శ్రీనివాస నగర్ కమ్యూనిటీ హాల్ లో జ్ పిహెచ్ స్ విద్యార్థులు 2024-25 ,ఎస్ఎస్సి టాపర్స్ అరుగురికి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సన్మానం కార్యక్రమం జె. జెమిని స్ స్ కుమారి , జి.హెచ్. ఎం,జ్ పి హెచ్ స్,ఎం. ఈ.ఓ కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి , మల్లేష్ , స్. హెచ్ . ఓ పీ.స్ జీడిమెట్ల విచచ్చేసి విద్యార్థులను ఎంతో చక్కటి సందేశం తో భవిష్యత్తును పొందేలా కృషిచేయాలనీ సూచించారు.హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ప్రెసిడెంట్ తుటే విజయ్ కుమార్ దాత అయినా విరేంద్రాసింగ్ రాథోర్ సహకారంతో విద్యార్థులకు ఈ కార్యక్రమంలో సిల్వర్ మెడల్స్ ఇచ్చారు. స్థానిక సామాజిక కార్యకర్త , పాఠశాలకు ప్రముఖ దాత , మల్లేష్ విద్యార్థులకు కాష్ ప్రైజ్ అందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ మెంబెర్ సాజిద్ , ఉపాధ్యాయులు నాగమణి , రాజమణి . జగదీష్ , సుధాకర్ , శ్రీశైలం, పదోవ తరగతి విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు

# భూవివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

## చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య

### చేవెళ్ల మండల పరిధిలో 44 దరఖాస్తుల స్వీకరణ

**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా భూ వివాదాల సమస్యలకు రెవెన్యూ సదస్సులు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని తహసిల్దార్, నయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో ఈర్లపల్లి, రావులపల్లి కుర్దు, నంచేరి, నౌలయపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈర్లపల్లి గ్రామంలో 19, రావులపల్లి కుర్దు 22, నంచేరి 2, నౌలయపల్లి గ్రామంలో ఒక దరఖాస్తులను స్వీకరించమని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ వివాద సమస్యలకు భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం లభిస్తుంది అన్నారు. ప్రజలంతా భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు.



గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, రెవెన్యూ అధికారులు రావులపల్లి మాజీ సర్పంచ్, కేసారం శ్రీనివాస్, పట్లోళ్ల ప్రకాష్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ వార్డు సభ్యులు కావాలి సత్యనారాయణ, బేకరీ యాదయ్య, రైతులు గ్రామస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్లలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**టెన్త్ ఇంటర్ టాపర్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించిన ఎమ్మెల్యే**

**రాహుల్ గాంధీ పై అభిమానంతో పేషంట్లకు పండ్లు పంపిణీ**



**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):** ఏఐసీసీ అగ్ర నేత లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి చేవెళ్ల ప్రజల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మండల పదవ తరగతి ఇంటర్ టాపర్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ప్రతిభ గల 11 మంది విద్యార్థులకు ప్రతిభ నగదు పురస్కారం బహుమతిగా 55 వేల రూపాయలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని చేవెళ్ల నియోజకవర్గానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, మోహన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మల్లేష్, హనీఫ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు యాదవ్,





లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మాజీ చేవెళ్ల ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సాయి కిరణ్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాణిక్యం, నరేందర్ గౌడ్, మండల విద్యాధికారి పురం దాస్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాజేంద్రప్రసాద్, నాయకులు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు

**వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త పూజారి శ్రీపాద్**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ**



**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):** విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని చేవెళ్ల వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త పూజారి శ్రీపాద్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ధర్మసాగర్ గొల్లపల్లి గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త పూజారి శ్రీపాద్ నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమని ప్రతి ఒక్కరూ ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి ఐఏఎస్





**శేరిలింగంపల్లి,జూన్ 19(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ జిల్లాకు నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ హరిచంద్ర దాసరి ఐఏఎస్ గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ కార్యదర్శి ఏమే ఖాదర్ అసోసియేట్ అధ్యక్షులు ఆశన్న వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ సురేందర్. ట్రెజరర్ ఎంవి రమణ శ్రీరాములు డివో రోహిణి నర్సింలు చారి ఆర్గనైజ్ సెక్రటరీ గౌస్ హుస్సేన్ అలీ.ఏ రాజశేఖర్. తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... హైదరాబాద్ అభివృద్ధిలో ముందు వరుసలో నిలబడేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలెక్టర్ కి జిల్లాలో పనిచేస్తున్న అధికారులు అందరూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ మేడం కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తామని వారు తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు

**చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్**

**చేవెళ్లలో పలు ఫర్టిలైజర్ షాపులు తనిఖీ**





**చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):**రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని సూచించారు. షాపుల్లో ఇతర నిల్వలను పురుగుల మందుల నిలువలను స్టాక్ రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. బిల్ బుక్ లను కూడా తనిఖీ చేశారు. అలాగే బిల్లులు లేకుండా ఎవరు విత్తనాలను పురుగుల మందులను తీసుకోకూడదని రైతులకు సూచించారు. కొనుగోలు తర్వాత రసీదును జాగ్రత్త పరుచు కోవాలన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్ 19 ( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు . ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బోయినపల్లి బాపూజీనగర్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనముగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ విభాగం కంటోన్మెంట్ ఉపాధ్యక్షుడు భాను ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ పారిశుద్ధ కార్మికులకు స్వీట్స్. పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడం తో బాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో . నాయకులు లిస్టెన్ , గోమతి. స్టీవెన్. అలఫ్రైడ్. అనీష్. ప్రేమ్. వరప్రసాద్. పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ్ కుమార్**

**విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి**



యాచారం, జూన్ 19 (ప్రజాజ్యోతి): ప్రైవేట్ బడుల్లో కాసుల గాలానికి విజ్ఞానం బలి అవుతు ఒటే విద్యాధికారులు మాత్రం మెతక వైఖరిని ఆలంబిస్తున్నారని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడారు. ప్రైవేటు బడుల్లో తల్లిదండ్రుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రైవేటు పాఠశా లలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమించి పాఠ్యపుస్తకాలు, డ్రెస్సులు, నోటు పుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు.

మరోవైపు పేద మధ్యతరగతి తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఫీజుల దోపిడిని అరికట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న యజమాన్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మాల్ ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి

**ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలి**



యాచారం, జూన్ 19 (ప్రజాజ్యోతి): ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రజా అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్ ను వినియోగంలోకి తేవాలని మాల్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలో అనేక ఏళ్లుగా బస్టాండ్ ఉపయోగంలో లేకుండా నిరుపయోగంగా వృథాగా ఉందని బస్టాండులో నిర్మించిన దుకాణ సముదాయాలు వృథాగా ఉన్నాయని అన్నారు. 2013లో రూ. 21 లక్షల నిధులు వెచ్చించి కూరగాయల మార్కెట్ దుకాణ భవన సముదాయాన్ని నిర్మించారని చెప్పారు. ఆర్టీసీ బస్సులు నిలపాల్సిన బస్టాండు.. ప్రైవేటు వాహనాలు నిలిపేందుకు అడ్డాగా మారిందని అన్నారు. మరో పక్కన ప్రయాణికులకు బస్టాండు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్టాండును వినియోగంలోకి తీసుకొచ్చి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. బస్టాండులో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకొని బస్టాండ్ ను పునః ప్రారంభించాలని మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు, రైతులు కోరారు..

## ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, శ్రీ రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిల్లో పండ్ల పంపిణీ



షాబాద్ జూన్ 19(ప్రజా జ్యోతి) ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, శ్రీ రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు సందర్భంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన షాబాద్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, నరేందర్ ,మాజీ ఎంపిటీసిలు కుమ్మరి చెన్నయ్య ,గుండాల అశోక్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల స్వామి, సుభాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సూర్య, రాఘవేందర్, ఏకాంబ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, విఠల్, గోరీశ్వర్, మల్లేష్, ఆంజనేయులు, నర్సింలు, శ్రీనివాస చారి, మహేందర్ రెడ్డి ,యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## శంకర్పల్లి తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి



శంకర్ పల్లి19 జూన్ (ప్రజా జ్యోతి) శంకర్ పల్లి మండల తహసిల్దార్ కార్యాలయానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గురువారం వచ్చారు. మండల పరిధిలోని జన్వాడ గ్రామంలో గతంలో ఆయన కొనుగోలు చేసిన భూమిని అమ్మడంతో భూమి రిజిస్ట్రేషన్ కోసం వచ్చినట్లు తాసిల్దార్ సురేందర్ తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే నగరానికి వెళ్లిపోయారు.

## పైరవీలతో రిజర్వేషన్లు పొందాలని చూస్తున్నారు

**బాకారం గ్రామానికి చెందిన బ్యాగరీ మహేందర్**



మొయినాబాద్:జూన్ 19( ప్రజా జ్యోతి ) కొందరూ ప్రజాప్రతినిధిలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా రిజర్వేషన్లను తీసుకువచ్చే విధంగా పైరవీలు చేస్తున్నారని ఎస్సీ వర్గానికి చెందిని బ్యాగరీ మహేందర్ ఆరోపించారు. మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన మహేందర్ గురువారం మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలకు అవకాశం కల్పించాలని కోరారు.భాకారం గ్రామంలో 2006 సంవత్సరంలో ఎస్సీ రిజర్వేషన్ వచ్చింది అప్పటి నుండి ఇప్పటి వరకు రాలేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు ఆలోచన చేసి జనాభ ప్రతిపదికన రిజర్వేషన్లు ఖారాలు చేయాలని పైరవీలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్ల నుంచి అనగారిన వర్గాల ప్రజలు అధికారంలోకి వచ్చేందుకు అవకాశం లేకుండా పోయిందని బ్యాగరీ మహేందర్ అవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి జూన్ 19 తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు గాంధీ భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్ మరియు అట్లూరి లక్ష్మణ్ కుమార్ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మరియు ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత పాల్గొన్నారు. రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకొని పారుశుద్ధ కార్మికులకు రెయిన్ కోట్లు పంచటం జరిగింది. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో సేవాదళ్ కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు